క్లుప్తంగా

ప్లీనరీకి తరలిన మున్నూరుకాపులు



నర్సంపేట : హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించిన మున్నూరు కాపు ప్లీనరీకి నర్సంపేట నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల నుంచి మున్నూరు కాపు సంఘం నాయకులు వెళ్లారు.

సన్మానం



వర్ధన్నపేట : మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన జన్ను భిక్షపతి ఉస్మానియా యూనివర్సిటీలో అంబేడ్కర్ ఫిలాసఫిపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. కాగా ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జన్ను భిక్షపతిని ఘనంగా సన్మానించారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలను బడుగు బలహీన వర్గాల వారు ఉపయోగించుకుని అంబేడ్కర్ మార్గంలో నడవాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రాములు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



శాయంపేట : గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మేరగుర్తి రవి ఆదివారం రాత్రి గుడుంబా విక్రయించేందుకు బాటిళ్లలో తీసుకెళ్తున్నాడు. గమనించిన పోలీసులు అతన్ని తనిఖీ చేయగా 8 లీటర్ల గుడుంబా లభించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. గుడుంబాను సీజ్ చేసి రవిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. మండలంలో ఎవరైనా గుడుంబా తయారీ చేసినా, విక్రయించినా పీడీయాక్టు నమోదు చేస్తామన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఇందుకు అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు విద్యార్హత పత్రాలతో నేడు(సోమవారం) నేరుగా కళాశాలకు రావాలని సూచించారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు



శాయంపేట : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ అధికారులు ఆదివారం తొలగించారు. మండల కేంద్రం నుంచి ఆత్మకూరు వరకు రోడ్డు నిర్మాణ పను జరుగుతుండడంతో ట్రాన్స్‌ఫార్మర్ అడ్డుగా ఉంది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటుకు మార్చేందుకు ఇటీవల విద్యుత్‌శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో మైలారం వెళ్లే రోడ్డుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు.

ఉచిత వైద్యశిబిరం

హన్మకొండ : హనుమకొండ ఆదర్శకాలనీలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మహిళా వైద్యశిబిరం నిర్వహించారు. ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ బచ్చు వీణ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలకు గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేపట్టారు. పలు ఆరోగ్య సూచనలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'అమ్మ ఆరోగ్యమే– సమాజ సౌభాగ్యం' అనే నినాదంతో వికాస తరంగిణి నిర్వహించే మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమంలో భాగంగా ఈ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

యోగా షెడ్ ప్రారంభమెప్పుడో?

- 8 నెలలుగా సాగుతున్న పనులు
- హెచ్చరించినా పట్టించుకోరు
- మౌలిక వసతులు కల్పించరు



ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది.. జీవన విధానంలో ప్రతీ ఒక్కరు యోగా చేసేందుకు శ్రీకారం చుట్టింది.. ఇందులో భాగంగా మండలానికో యోగా షెడ్ నిర్మాణానికి నిధుల విడుదల చేసింది. నిధులైతే విడుదలయ్యాయి, కానీ పనులు మాత్రం పూర్తి కావడం లేదు. అధికారులు హెచ్చరించినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆయుర్వేద వైద్యశాల ఉంది. ఈ వైద్యశాల పక్కనే యోగా షెడ్ నిర్మాణానికి ఆయుష్ శాఖ నుంచి రూ.3.93లక్షల నిధులు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. కాగా అసంపూర్తిగా పనులు చేపట్టి ప్రారంభం కాలేదు.. ఇదే సమయంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రేకులు కూలిపోయాయి. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి సుమారు ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ పనులు మాత్రం పూర్తి చేయలేకపోతున్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు పదే పదే హెచ్చరిస్తున్న కాంట్రాక్టర్ మాత్రం పనులు పూర్తి చేయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. షెడ్‌లో యోగా చేసుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన యోగా షెడ్ నిర్మాణం అభాసుపాలవుతుంది. మంజూరైన నిధులతో విద్యుత్ సౌకర్యం, శానిటేషన్, డోర్, కిటికీలు, సంప్ నిర్మాణాలు చేపట్టాల్సిన ఉంది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, నిర్మాణం పూర్తి చేయాలని హెచ్చరించినప్పటికి పనులు చేయడంలేదని అధికారులు సైతం వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం..

యోగా షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ పనులు చేయాలని చెప్పినప్పటికీ కొంచం నిర్లక్ష్యం చేస్తున్నారు. పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఉన్నతాధికారులకు సైతం విషయాన్ని తెలియజేశాను. బడ్జెట్‌కు అనుగుణంగా పనులు చేయించి పూర్తి చేయిస్తాం. యోగా షెడ్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకువస్తాం.

– రత్నాకర్, ఏఈ

డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ



కొత్తూరులో లైసెన్స్‌లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి : మండలకేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామస్తులకు ఆదివారం ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్, సర్పంచ్ కందికట్ల స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి తాటికాయల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నల్లబెల్లి : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన పురుషోత్తం సురేష్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఆవుల రానిల్, అడ్డగట్ల కోటి, దుకిరే నవీన్, మండల ప్రధాన కార్యదర్శిగా పొన్నాల కర్ణాకర్, మండల కార్యదర్శులుగా ఎనుగంటి యుగేందర్, పెంతల రాజు, ఆంగోత్ శ్రీను, ప్రచార కార్యదర్శిగా ముస్కు రంజిత్, కార్యవర్గ సభ్యులుగా అంజీరా రాందాస్, కొట్టం రాజ్ కుమార్, ఈర్ల సాయి, మడిపెల్లి భాస్కర్, గడ్డి హరీష్‌లను నియమించినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కుమార్



పిండి కుమార్

ఖానాపురం : మండలంలోని కాంగ్రెస్ పార్టీ రంగాపురం గ్రామ అధ్యక్షుడిగా పిండి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ మేరకు ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూర్తి హరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

గడప గడపకు యూత్ కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ : బీఆర్ఎస్ పార్టీ దొంగ హామీలు, ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రజలు గమనించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ సూచించారు. మండలంలోని అలంకానిపేటలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార దాహంతో రోజు రోజుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి శివకుమార్, ఈదునూరి సాయి కృష్ణ, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, ఎడ్ల కృష్ణయ్య, సముద్రాల కనకయ్య, ప్రకాశం, శివశంకర్, చాగంటి తిరుమల్, కొమ్ము దయాకర్, ఆకుల ఉప్పలయ్య, బిర్రు కమల్, మర్రి రవి, రవి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని సర్వాపురం 4వ వార్డుకు చెందిన సంపంగి విజయ్‌కుమార్(29) కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. విజయ్ కుమార్‌కు పెళ్లయి భార్యతో విడాకులు సైతం తీసుకున్నాడు. దీంతో మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులోనే ఈనెల 26న గడ్డిమందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శీలం రవి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



వర్ధన్నపేట : సాయం అందజేస్తున్న ప్రభాకర్‌రావు, అరుణ తదితరులు



గీసుకొండ: ధర్మారంలో భిక్షపతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

వర్ధన్నపేట : వర్ధన్నపేటకు చెందిన డెయిరీ ఏజెంట్ దుబ్బాక మధుసూదన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. నాగార్జున డెయిరీ ఎండీ ప్రభాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ, రాజమణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడ పరపతి సంఘం సభ్యులు..

పర్వతగిరి : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బాల్లె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆదివారం కౌండిన్య గౌడ పరపతి సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ పరపతి అధ్యక్షుడు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, కౌండిన్య గౌడ పరపతి సంఘం ఉపాధ్యక్షుడు రంగు జనార్దన్‌గౌడ్, సంఘం గౌరవ సలహాదారులు తీగల వీరస్వామిగౌడ్, వీరగాని సాంబయ్య గౌడ్, జనగాం లక్ష్మణ్ గౌడ్, జక్కుల మధు గౌడ్, పూజారి రామలింగం గౌడ్, కర్నాటక నర్సింగం గౌడ్, బాల్య కాంతయ్య, అన్నారం గ్రామ సొసైటీ అధ్యక్షుడు గాడిపెల్లి శేషయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సంఘాల ప్రతినిధులు..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఉమ్మడి ఒలింపిక్ అసోసియేషన్, తెలంగాణ జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు దుపాకి సంతోష్ తండ్రి భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆదివారం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ అజీజ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాశ్ యాదవ్, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, భిక్షపతి చిత్రపటం వద్ద నివాళులర్పించి బాధితులను పరామర్శించారు. జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సీహెచ్ మహేందర్, చంద్రమోహన్ గౌడ్, హ్యాండ్‌బాల్ కోచ్ విష్ణువర్ధన్ పలువురు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



పర్వతగిరి : మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వెంకటస్వామి సూచించారు. ఈ మేరకు మండలంలో ఆదివారం ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అందరూ సహకరించాలన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



గీసుకొండ : మండల కేంద్రంలో శ్రావణ మాసం సందర్భంగా గ్రామస్తులు పోచమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి పట్టు దుస్తులు, చీర, సారె సమర్పించి చల్లంగ చూడాలని మొక్కుకున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం నుంచి మేగ్య తండా వరకు మంజూరైన సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పసునూటి రమేశ్ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులకు ఐటీడీఏ నుంచి రూ. కోటి 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు




గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ గరీబ్‌నగర్‌లో పద్మశాలి కుల సంఘం సభ్యత్వ నమోదును ఆదివారం చేపట్టారు. సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యుడు ఎలిగేటి కిష్టయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షుడు మార్త రాజశేఖర్, రామకృష్ణ, కూరపాటి లక్ష్మణ్, గంజి మహేందర్, బాలకోటి, రాజు, రంజిత్, రాజేంద్రప్రసాద్, కులపెద్దలు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి ఆదివారం ప్రకటనలో తెలిపారు.

'న్యాయం జరిగే వరకూ పోరాటం'



చెన్నారావుపేట : బీసీ కులవృత్తులు, దళిత బంధు లబ్ధిదారులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం ఆపేది లేదని నియోజకవర్గ నాయకుడు తొగరు చెన్నారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు, బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు పొందాలని కొత్త నాటకాలకు తెర లేపుతున్నారన్నారు. దళితులకు రూ.10 లక్షలు, బీసీ కుల వృత్తుల వారికి రూ.లక్ష ఇప్పిస్తామంటే తనపై చేసే దాడులను స్వాగతిస్తానని అన్నారు. తాటాకు చప్పుళ్లు, పిల్లకాకి కూతలకు భయపడేది లేదన్నారు. ఈ సమావేశంలో చింతకింది శివకృష్ణ, మంద శంకర్, స్వామి, ఆర్య రాష్ట్రపతి, ఎండీ సుభాన్, ఆసిఫ్, వీరస్వామి, రాజు ఉన్నారు.

వల్మిడి ఆలయ ప్రతిష్ఠకు తరలిరావాలి



బంధనపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రాయపర్తి : సెప్టెంబర్ 4న పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో సీతారామస్వామి ఆలయ విగ్రహాల ప్రతిష్ఠకు తరలిరావాలని ఆదివారం మండలంలోని బంధనపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి సీఎం కేసీఆర్, చిన జీయర్ స్వామి హాజరవుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ దీప్లానాయక్, మంత్రి పీఏ సారంగం, ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రావు, గ్రామ ఇన్‌చార్జ్ సంకినేని ఎల్లస్వామి, డెక్క విజయ్, భాస్కర్, శ్రీకాంత్, ముఖ్యనాయకులు, సీఏలు, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గారె వెంకటేష్

రాయపర్తి : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు మూకుమ్మడిగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల రిజర్వేషన్ 18 శాతంతో పాటు ఎస్సీల ఏ,బీ,సీ,డీల వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి తరుపున స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఓర్వలేకనే వ్యక్తిగత దూషణలు'



సమావేశంలో మాట్లాడుతున్న జయమ్మ

నర్సంపేట రూరల్ : నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని జెడ్పీటీసీ కోమాండ్ల జయగోపాల్ రెడ్డి, ఎంపీపీ మోతె కళావతి పద్మనాభరెడ్డి ఆరోపించారు. ఏ విజన్ లేని వాళ్లే.. ఎన్నికలు రాగానే విచక్షణ రహితంగా మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రానున్న ఎన్నికల్లో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని వారు విమర్శించారు. నర్సంపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం ఆదివారం మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే ప్రతిపక్షాలకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు దొంతి మాధవరెడ్డి పనిచేసి ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. మాధన్నపేట చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తే పనులు చేయకుండా డబ్బులు తిప్పి పంపిన ఘనుడు కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కోడారి రవి, సర్పంచ్ మొల్గూరి చంద్రమౌళి, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో దివ్యాంగుల సంబురాలు



పింఛన్ తీసుకుంటున్న దివ్యాంగులు

నల్లబెల్లి : సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.4,116 పెంచిన పింఛన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మండలంలోని నందిగామ గ్రామంలో ఆదివారం దివ్యాంగులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లలో దివ్యాంగుల పింఛన్ కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిన గొప్పనాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి దివ్యాంగు కుటుంబాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, గండు శ్రీధర్, కందికొండ రాములు, మేడిపల్లి సుధాకర్, బ్రహ్మచారి, వైనాల శ్రీనివాస్, సంగ రాజశేఖర్, అడ్డ సంజీవ, బొమ్మకంటి పోశయ్య, చిట్యాల భిక్షపతి, మురళి పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిన బీజేపీ నాయకులు



నర్సంపేట: ఖమ్మం సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు



చెన్నారావుపేట: సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు



వర్ధన్నపే : జెండా ఊపి ప్రారంభిస్తున్న రాజు

నర్సంపేట : ఖమ్మంలో నిర్వహించిన అమిత్‌షా బహిరంగ సభకు నర్సంపేట పట్టణం నుంచి ఆదివారం మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

చెన్నారావుపేట నుంచి..

చెన్నారావుపేట : ఖమ్మంలో నిర్వహించిన అమిత్ షా భారీ బహిరంగ సభకు బీజేపీ మండల నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, లక్ష్మీనర్సయ్య, ముంజ శ్యాం, రాజు తదితరులు ఉన్నారు.

వర్ధన్నపేట నుంచి..

వర్ధన్నపేట : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహిస్తున్న రైతు గోస–బీజేపీ భరోసా బహిరంగ సభకు మండల వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు చీటూరి రాజు జెండా ఊపి సభ బస్సులను ప్రారంభించారు. కొండేటి సత్యం, మల్లె పాక అనిల్, బాబు, బాల్య విక్రమ్, సందీప్, పులి రాజు, రాజు శేఖర్, అఖిల్, శివ, కొమురయ్య, యాకూబ్, శ్రీనివాస్, అఖిల్, వేణు, దినేష్, శివ, యాదగిరి, యోహాను, దేవేందర్ తదితరులు ఉన్నారు.

పర్వతగిరి నుంచి..

పర్వతగిరి : ఖమ్మంలో నిర్వహించిన రైతు గోస–బీజేపీ భరోసా అమిత్‌షా సభకు మండలంలోని బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పర్వతగిరి మండల ఇన్‌చార్జ్ మల్లాడి తిరుపతిరెడ్డి సభకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినోద్‌నాయక్, సెక్రెటరీ భోగ సుధాకర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.